## 80 క్రైస్తవ విశ్వాసమునకుఁ బ్రేరేపణ

రా – యదుకులకాంభోజి తా – ఆది

యేసుని భజియింపవే మనసా – నీ దోసములు చనఁ – జేసి కృపతోఁ బ్రోచునే మనసా = వాసి కెక్కిన క్రీస్తు మోక్షని – వాసిగా కిఁక వేరేలేరని – దోసిలొగ్గి నుతించితే నిను – త్రోసివేయఁడు దోసకారని ॥యేసు॥

1. ఏటికే నీ కీదురాశలు – నీ – కెప్పుడును చెవి – నాటవుగ ప్రభు యేసు వాక్యములు = వాటముగ నా తుది దినమున – నీటుమీఱఁగ నిత్యజీవ కి – రీటమును నీకిత్తు నని తన – నోటఁ బల్కిన మాటఁ దప్పఁడు ॥యేసు॥

2. ఖండనగ నిను చెండియాడఁడు – యెల్లప్పుడుందన మిత్రుడని రక్షించు నతఁడితఁడు = అండఁబాయక నిన్ను ప్రతి దిన – గండములను హరించునని నీ – వుండ గోరిన నిండు నెమ్మది – దండిఁగ నీకుండఁ జెప్పును ॥యేసు॥

3. లోక సైతాను దుర్బోధలు – నీ వాలింపక యా – లోకరక్షకుని సుబోధలు = ఏక మనసుతో రాత్రిఁబగలు ప – రాకులేకను గాచు నా ప్రభు – రాకడను నీవెతింగినను పర – లోకశుభ సుఖసౌఖ్య మొసఁగును ॥యేసు॥

4. వంచనలు మది నుంచకే మనసా – నీ – దుర్గుణము తలఁ ద్రుంచి ప్రభుని సేవింపవే మనసా = అంచితముగా క్రీస్తుఁ డీప్ర – పంచ జనుల భవాబ్ధినావగ – నెంచి నీ భవభార మతనిపై – నుంచి సతము ప్రార్థించు మనసా ॥యేసు॥

5. నిన్ను పాప బంధముల నుండి – రక్షించుటకు స – ర్వోన్నతుని కుమారుఁ డై వెలసి = ఎన్నఁగ నీవొందు దుఃఖము – లన్నిటిని తా ననుభవించెను – విన్న తక్షణ మేసుక్రీస్తుని – విశ్వసించి సుఖించు మనసా ॥యేసు॥

– రావూరి లక్ష్మయ్య

## 81 యేసు నామ భజన

రా – హిందూస్థాని తోడి తా – ఆది

భజనచేయుచు భక్తపాలక – ప్రస్తుతింతు నీ నామమును = వృజినములపై జయము నిచ్చిన – విజయుఁడా నిను వేడుకొందు॥



1. దివ్యపదవిని విడిచి నీవు – దీనుఁడవై పుట్టినావు = భవ్యమైన బోధలెన్నో – బాగుగా ధర నేర్పినావు ॥భజన॥
2. నరులఁ గావను పరమునుండి – ధరకు నీవు వచ్చినావు – పరుఁడ నైన నా కొరకు నీ – ప్రాణము నర్పించినావు ॥భజన॥
3. చెడినవాఁడ నైన నన్నుఁ – జేరఁదీసి ప్రోచినావు = పడిన నాదు గోతి నుండి – పైకి లేవనెత్తి నావు ॥భజన॥
4. ఎంత ప్రేమ యెంత దయ – యెంత కృప యేసయ్య నీకు = ఇంతయని వర్ణింప నిలలో – నెవనికిని సాధ్యంబుకాదు ॥భజన॥

– దొరసామి ఆరోగ్యము

## 82 యేసు నామ భజన

రా – ముఖారి తా – ఆది

యేసుభజనసేయవే – దోసపుమనసా! = వాసిగ నేనే, వరరక్షకుఁడు – వేసారి = వసుధ – నెవ్వారినిఁ గానము ॥యేసు॥

1. ధారుణపాప – భరణా! హరణా! = కారుణ్యకరయని కోరిభజింపవె ॥యేసు॥
2. శాంతిసునీతి – సదములభక్తిన్ = వింతగనిడు మన – శ్శాంతిసుధాకరుఁ ॥డేసు॥
3. అనఘా! నీవే – అవనితలంబున – ననుఁగనుఁగొంటివి – నా ధనమంటివి ॥యేసు॥
4. మనసా! నీదు – మలినంబును తా = మనుగడ, సిల్వపై – మాపెమహాత్ముఁ డు ॥యేసు॥

– ఓగిరాల గాబ్రియేలు

## 83 క్రీస్తును చూడ రండి

రా – శంకరాభరణము తా – ఆది

రారే మన యేసు స్వామిని – జూతము కోర్కె – [1]లూర ప్రియు లారా [2]పేర్మిని = [3]గూరిమి భక్తులఁ – [4]విందట – భూరిద [5]యామృత –

[1]వృద్ధిపొందినట్లు [2]ప్రేమచేత [3]ప్రేమచేత [4]బంధువుఁడు. [5]అమృతము యొక్క రసము